నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 12, జనవరి 2024 పేజీలు: 04



# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి..

## కాంగ్రెస్ కంచుకోటగా పాలకుర్తి నియోజకవర్గం

- ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జీల పనితీరుపై ప్రజల జేజేలు
- నియోజకవర్గంలో నిత్యం సభలు, సమావేశాలు,పరామర్శలు
- ప్రజల కష్టసుఖాల తెలుసుకుంటు మనోధైర్యం
- ప్రభుత్వ ప్రోత్సహంతో మరింత ముందుకు

తొర్రూర్/పాలకుర్తి, జనవరి11-
(నేటిఫోకస్ దినపత్రిక ప్రతినిధి):


తెలంగాణ రాష్ట్రంలో పాలకుర్తి నియోజకవర్గానికి ప్రత్యేకగుర్తింపు ఉంది. ఒకప్పుడు చెన్నూరు నియోజక వర్గంగా ఉండేది తరువాత పాలకుర్తి నియోజకవర్గంగా ఏర్పడింది. అటు మహబూబాబాద్ జిల్లా, ఇటు వరంగల్ జిల్లా ఆనుకొని జనగామ జిల్లాలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది త్రివేణి సంగమంగా ఉందని చెప్పవచ్చు. ఇక్కటి ప్రజలు మూడు రాజకీయ పార్టీల ఏలుబడి ఉన్నారు. ఈ నియోజకవర్గాన్ని పరిశీలిస్తే.. గత 30ఏండ్ల నుండి తెలుగు దేశంనుండి మొదటగా యతిరాజరావు, అటు తర్వాత ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎమ్మెల్యేలుగా కొనసాగారు. తెలుగు దేశం నుండి బీఆర్ఎస్(అప్పటి టీఆర్ఎస్) పార్టీలో చేరి ఎమ్మెల్యేగా మిగతా 2లో..






## పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన ఝాన్సీ రాజేందర్‌రెడ్డి

వివరాలు మెయిన్‌లో..



### బీదర్‌లో నిర్వహించిన ఓం శాంతి బ్లెస్సింగ్ ఫుల్ లైఫ్ కార్యక్రమంలో పాల్గొన్న

## రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు





ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్ బామని రఘుపతి)-జనవరి 11:

కర్ణాటక రాష్టంలోని బీదర్ జిల్లా, రాంపూర్ కాలనీలో బ్రహ్మకుమారిస్ (ఓంశాంతి) సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లెస్సింగ్ ఫుల్ లైఫ్ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఇంటర్ నేషనల్ మోటివేషన్ స్పీకర్ అండ్ గైడ్ మిగతా 2లో..






# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి..




(మొదటిపేజీ తరువాయి..)

మంత్రిగా కొనసాగారు. ఇన్నేండ్ల ఏలుబడిలో ఈ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని ఇక్కడి ప్రజలు బహటంగా ఆరోపిస్తున్నారు. అయితే ఎంతో సుధీర్ఘ అనుభవం ఉన్న ఓ రాజకీయ ఉద్దండుడైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై గెలువటమంటే అంతా ఆషామాషీ వ్యవహారం కాదు. ఆలాంటి నేతను కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా తన కోడలును బరిలో నిలబెట్టి గెలిపించడం హనుమాండ్ల ఝాన్సీరెడ్డికే సాధ్యమని అప్పట్లో రాజకీయ పండితులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు అభినందించారు. ఎర్రబెల్లి దయాకర్‌రావును ఓడించడంతో కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం దృష్టి మంచి గుర్తింపు ఉంది ఝాన్సీరెడ్డికి. రాజకీయంలో కొద్ది పాటి అనుభవం ఉన్న ఝాన్సీరెడ్డి తన సహజగుణమైన సామాజికసేవ కార్యక్రమాలు రాజకీయంలో ఎంతో ఉపయోగపడుతుందని చెప్పవచ్చు.

### ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్జిల పనితీరుపై ప్రజల జేజేలు..

ఎవరికి ఏఆపద వచ్చిన స్పందించే మంచి మనస్సున్న పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్జి ఝాన్సీరెడ్డికి, ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి ఉందని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. ఏరాత్రైనా, ఏపగల్కైన వెంటనే స్పందించి వారి కష్టసుఖాల్లో పాలు పంచుకోవడంతో ఇన్‌చార్జ్జి ఝాన్సీడ్డికి, ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి ప్రజల్లో మంచి గుర్తింపు, అభిమానం ఏర్పడిందని పాలకుర్తి నియోజకవర్గంలో పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు అంటే ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డిలా ఉండాలంటున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లుతూ... అర్హుల్కైన ప్రతి పేద వాడికి పారదర్శకంగా పార్టీలకు అతీతంగా అందిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎలాంటి పొరపొచ్చలు జరుగకుండా,పైరవీలకు తావివ్వకుండా స్వేచ్ఛగా అధికారులు సర్వే చేయుటకు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సహకరిస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మంజూరైన నిధులను సక్రమంగా వినియోగిస్తున్నారు. ముఖ్యంగా రోడ్ల విస్తరణ,కెనాల్ కాలువలో కల్వట్ల నిర్మాణాలు(చిన్న బ్రిడ్జీలు) గ్రామపంచాయతీలు, ప్రభుత్వ పాఠశాలల భవనాల నిర్మాణాలకు, నయోజకవర్గంలోని అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగిస్తు ప్రజల మన్నలను పొందుతున్నారు.

### నిత్యం సభలు, సమావేశాలు, పరామర్శలు..

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేందుకు నిత్యం శ్రమిస్తున్నారు. అంతేకాకుండ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో సభలు, సమావేశాలు నిర్వహిస్తు పార్టీ కార్యకర్తల్లో మనో ధ్కైర్యం కల్గిస్తు పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నారు.వచ్చే స్థానిక సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుకు నాయకులను, కార్యకర్తలను కార్యన్మోఖులను చేస్తున్నారు. పార్టీకి అంకిత భావంతో సేవ చేస్తున్న వారిని, సీనియార్టీని గుర్తించి అవకాశాలు కల్పిస్తామని ప్రతి సభలలో, సమావేశాలలో తెలియజేస్తున్నారు. నియోజకవర్గంలో జరిగే ప్రతి శుభాకార్యాలకు వెళ్లి వారి ఎంతో కొంత సహకరిస్తు శుభాశిస్తులు అందిస్తున్నారు. కుటుంబాలలో చోటు చేసుకునే విశాద కార్యక్రమాలలో పాలు పంచుకుంటు పరామర్శిస్తు ఓదార్పు కల్పిస్తున్నారు ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డిలు.

### ప్రభుత్వ ప్రోత్సహంతో మరింత ముందుకు..

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే యేడాది కాలంలో నియోజకవర్గాలలో పార్టీ పని తీరు ఎలా ఉంది, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయుటలో ఎమ్మెల్యేలు ఎలా నడుచుకుంటున్నారని దానిపై రాష్ట్ర ముఖ్య మంత్రి దృష్టి సారించినట్లు తెలుస్తుంది.ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి పలు సభలలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్జి,హనుమాండ్ల ఝాన్సీరెడ్డిపై ప్రశంసల జల్లుకురిపించారు. ఇదే విధంగా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డివ ప్రోత్సహిస్తే రెట్టించిన ఉత్సహంతో పాలకుర్తి నియోజకవర్గంలో హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి నిరంతరం శ్రమించి పాలకుర్తి నియోజకవర్గాన్ని కాంగ్రెస్ కంచుకోటగా మారుస్తాదని పార్టీ కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.








## బీదర్‌లో నిర్వహించిన ఓంశాంతి బ్లెస్సింగ్ ఫుల్ లైఫ్ కార్యక్రమంలో పాల్గొన్న

# కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు

(మొదటిపేజీ తరువాయి..)

అండ్ మెంటేనర్ శివాణి అక్కయ్య బీదర్ సెంటర్ వారి ఆధ్వర్యంలో బ్రహ్మ కుమారీస్ వారు నిర్వహించిన మోటివేషన్ లైఫ్ ప్రత్యేక కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పులిమామిడి రాజు మాట్లాడుతూ నేటి కాలంలో మానసిక ప్రశాంతత కొరకు ఓంశాంతి లాంటి సెంటర్లు ఎంతగానో ప్రజలకు ఉపయోగ పడుతున్నాయని అన్నారు. ఎట్టి ప్రశాంతతను కలిగిస్తున్నటువంటి సెంట్రర్లను




కొనసాగిస్తున్నటువంటి బ్రహ్మకుమారిస్ అక్కయ్యలకు, అన్నయ్యలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, తనను ఈ మహెూత్తరమైనటువంటి కార్యక్రమానికి ఆహ్వానించినందుకుగాను బీదర్




బ్రహ్మకుమారి సెంటర్ వారికి పులిమామిడి రాజు ప్రతేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి కార్ర్యక్రమంలో సంగారెడ్డి మరియు సదాశివపేటకు సంబందించిన బ్రహ్మ కుమారిస్ వారు పాల్గొనడం జరిగింది.

# మందబుద్ధి గల మహిళలతో సంక్రాంతి పండుగ వేడుకలు

**ముఖ్యఅతిథిగా తెలంగాణ సాంస్కృతి శాఖ చైర్మన్ గుమ్మడి వెన్నెల**

**స్వయంకృషి ఎన్జీవో ఫౌండర్ మంజుల కళ్యాణ్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి, 11:



సికింద్రాబాద్ కు చెందిన స్వయంకృషి ఎన్జీవో మంజుల కళ్యాణ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని, వివిధ రాష్ట్రాలలో ఏ విధంగా పండుగను నిర్వహించుకుంటారో, మందబుద్ధి గల మహిళలకు తెలిసే విధంగా ఎన్జీవో సంస్థ ఫౌండర్ డైరెక్టర్ మంజుల కళ్యాణ్ స్వయంగా మహిళలకు దగ్గరుండి నేర్పించి చేసే విధంగా కృషి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సాంస్కృతి శాఖ చైర్మన్ డా: వెన్నెల గద్దర్ హాజరై మంద బుద్ధి కల మహిళలతో కలిసి, ఈ సంక్రాంతి పండుగను జరుపుకునే విధానాన్ని దగ్గర ఉండి స్వయంగా చూపించారు. అనంతరం గుమ్మడి వెన్నెల మాట్లాడుతూ... స్వయంకృషి ఎన్జీవో సంస్థ డైరెక్టర్ మంజుల కళ్యాణ్ చేస్తున్న సేవలను ఆమె అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ఎంతో పెద్ద మనసుతో ఈ మహిళలకు ఈ పండుగ వాతావరణాన్ని కల్పించిన మంజుల కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మంద బుద్ధి గల మహిళలు ఉత్సాహంగా, ఆనందంగా, కేరింతలతో సంక్రాంతి పండుగ చేసుకునే విధానాన్ని తెలుసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మంజుల కళ్యాణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మందబుద్ధి గల మహిళలు.

ఈ కార్యక్రమంలో స్వయంకృషి ఎన్జీవో సెక్రటరీ, గ్రూప్ కెప్టెన్ సురేష్ , అధ్యక్షులు జయరాం రెడ్డి, కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్కను కలిసిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

హైదరాబాద్(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 11



పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ లోని ఆయన అధికారిక నివాసంలో పుష్పగుచ్ఛ%శీ% శాలువకప్పి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి ఝాన్సీ రాజేందర్ రెడ్డి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాలకుర్తి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అభివృద్ధి కి సహకరించాలని వారు కోరారు..



# అయ్యప్ప మాల ధరించడం అదృష్టం

## శబరిమల వెళ్ళే స్వాముల ఆశీర్వాదం పొందిన ముద్దం.

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ జనవరి 11:

అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, నిష్ట నియమాలతో అయ్యప్ప స్వాములు 41 రోజు దీక్ష చేపట్టడం ఎంతో అదృష్టమని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. శనివారం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు శశికళ కుమారుడు వారి నివాసంలో అయ్యప్ప స్వామి పూజలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముద్దం నరసింహ యాదవ్ హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. శబరిమలకు వెళ్లే అయ్యప్ప స్వాముల ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, మహిళ నాయకురాలు శశికళ, సురేష్, అయ్యప్ప స్వాములు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ**

**- సిపిఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ**

**- సాంప్రదాయాలను గుర్తు చేస్తున్న సంబరాలు**

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 11

అచ్చంపేట పట్టణంలోని జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్ లో జరిగిన ముందస్తు సంక్రాంతి సంబరాలు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ సంక్రాంతి సంబరాలు ముఖ్యఅతిథిగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సిపిఎం ట్రస్ట్ చైర్మన్ అమ్రాబాద్ మాజీ జెడ్పిటిసి చిక్కుడు అనురాధ పాల్గొనడం జరిగినది. ఈ వేడుకను ఉద్దేశించి అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు సంక్రాంతి సంబరాలు గురించి తెలిసే విధంగా మరియు సాంప్రదాయాలను గుర్తు చేస్తూ చేసిన ఏర్పాట్లను ఎంతో హల్లా ఆధారంగా ఉందని ఈ సందర్భంగా స్వాగత తోరణం దగ్గర నుంచి స్వాగతం పలికిన జేఎన్ఆర్ ఆదిత్య స్కూల్ కరస్పాండెంట్ హాలరాజు యాదవ్ స్వాగత తోరణం దగ్గర నుంచి పూర్వ సాంప్రదాయాల ప్రకారము ఎమ్మెల్యే దంపతులకు ఎడ్ల బండిలో సంబరాల ప్రాగణము దగ్గరికి తీసుకెళ్లడం జరిగినది ఈ సందర్భంగా గంగిరెద్దుల విన్యాసాలు మరియు పూర్వకాలంలో ఉండే సాంప్రదాయాల ప్రకారం పూరి గుడిసెలు చేతులు బావిలు సంక్రాంతి ముగ్గులు అనేక రకమైన వివిధ ఏర్పాట్లతో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరిగినది. ఈ సంబరాలు విద్యార్థులలో సాంప్రదాయాలను గుర్తు చేసే విధంగా ఉన్నాయని అదేవిధంగా సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా ఉండాలంటే ఇలాంటి కార్యక్రమాలు చేయడము ఎంతకైనా అవసరం ఉందని తెలియజేశారు. ఈ అన్ని రకాల ఏర్పాటు చేసిన పాఠశాల కరస్పాండెంట్ హాలరాజుకు మరియు ఉపాధ్యాయ బృందానికి అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వాడు కౌన్సిలర్ సునీత,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోపతయ్య,కాశన్న యాదవ్, ఉమామహేశ్వర దేవస్థాన డైరెక్టర్ పవన్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జబ్బు వెంకటేష్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సంతోష్,లింగం యాదవ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి గోదాదేవి కళ్యాణ మహోత్సవం

**బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్.**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 11:



కంటోన్మెంట్ నియోజకవర్గం ఆరవ వార్డు నందమూరి నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని, శ్యామ్ గౌడ్ కొండలమ్మ దంపతుల ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి గోదాదేవిల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవనికి ముఖ్య అతిథులుగా బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... 12 సంవత్సరాల నుండి ఈ కళ్యాణాన్ని నిర్వహిస్తున్న శ్యామ్ దంపతులను అభినందించారు. ప్రతి ఏటా సంక్రాంతి పండుగను పురస్కరించుకుని లోక కళ్యాణార్థం అంతా మంచి జరగాలని, బస్తీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కళ్యాణం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాబు రజిని, జహంగీర్ గౌడ్, ఉమాకాంత్, శ్రీనివాస్ యాదవ్, నరేశ్ గౌడ్, శశిధర్ గౌడ్, జీతయ్య యాదవ్, రాజు పాల్గొన్నారు.

